**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : 

విజయవాడ,
తేది : 19 మార్చి, 2022.

## వీరవనిత కామ్రేడ్ మల్లు స్వరాజ్యం మృతికి సంతాపం

తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, స్వాతంత్ర సమరయోధురాలు, సిపిఐ(యం) పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలు మల్లు స్వరాజ్యం (91) మృతిపట్ల భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తున్నది. వారి కుటుంబానికి ప్రగాడ సానుభూతిని తెలియజేస్తున్నది. వారి ఆశయాల సాధనకు యావత్ పార్టీ అంకితమై పనిచేస్తుంది.

మల్లు స్వరాజ్యం గారు తెలంగాణా సాయుధ పోరాటంలో మహిళ కమాండర్‌గా పని చేసి నాటి దొరల దురహంకారానికి, రజాకార్ల మూకల దౌర్జన్యానికి వ్యతిరేకంగా ప్రజల్ని కూడగట్టి పోరాట స్ఫూర్తిని రగిల్చారు. భూస్వామ్య కుటుంబంలో జన్మించినా సామాజిక కట్టుబాట్లను ధిక్కరించి పీడిత వర్గాల తరపున, దళిత బలహీనవర్గాల తరపున ధైర్యంగా నిలబడి పోరాడారు. గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన మద్యపాన వ్యతిరేక పోరాటంలో మల్లు స్వరాజ్యం ప్రముఖ పాత్ర పోషించారు. అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకురాలిగా పనిచేశారు. ఆఖరి శ్వాస వరకు యావత్ జీవితాన్ని లక్ష్యసాధనకోసమే జీవితాన్ని అంకితం చేశారు. ఈ తరానికి స్ఫూర్తిగా నిలిచారు. ఆమె మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు.

75 ఏళ్ళ సుదీర్ఘ రాజకీయ ప్రజాప్రస్థానంలో ఆమె రెండు సార్లు (1978, 1983లో) తుంగతుర్తి శాసన సభ స్థానం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అఖిలభారత మహిళా సంఘం (ఐద్వా) నాయకురాలిగా అనేక మహిళా సమస్యలపై పోరాటాలు చేశారు. భర్త మల్లు వెంకటనర్సింహారెడ్డి సిపిఎం కేంద్ర కమిటీ సభ్యునిగా, ఉమ్మడి నల్గొండ జిల్లా కార్యదర్శిగా సుదీర్ఘకాలం పని చేశారు. స్వరాజ్యంగారి కుమారుడు మల్లు నాగార్జున్ రెడ్డి సూర్యపేట జిల్లా కార్యదర్శిగా పనిచేస్తున్నారు. చిన్నకోడలు మల్లు లక్ష్మి ఐద్వా తెలంగాణా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు.

మల్లు స్వరాజ్యంగారి తెలిసిన వెంటనే సిపిఐ(యం) కేంద్ర కమిటీ సభ్యులు పి.మధు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు లు ఆసుపత్రికి వెళ్ళి ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళిలు అర్పించారు.

**(రాఘువేంద్ర)**

సిపిఐ(యం) రాష్ట్ర కార్యాలయం తరపున